బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

ఉప్పల్ రింగ్‌రోడ్డులో నిరసన తెలుపుతున్న సీపీఎం పార్టీ నేతలు

ఉప్పల్, ఫిబ్రవరి 3: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఎం ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె.వెంకన్న అన్నారు. ఉప్పల్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్‌రోడ్డులో బడ్జెట్ కేటాయింపులకు వ్యతిరేకంగా సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం.వినోద, సర్కిల్ కమిటీ సభ్యులు నాగరాజు, ఉర్మిళ, ఉపేందర్, వెంకటేశ్వర్లు హాజరై ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నేతలు పట్టాభిరామయ్య, వెంకటేష్, మురళీమోహన్, ఆంజనేయులు, రవి, శ్రీనివాస్, ఉపేందర్, బాబు, పాల్గొన్నారు.

లక్ష గొంతులు వేలడప్పుల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

రాంపల్లిలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 3: లక్ష గొంతులు వేల డప్పుల వాల్ పోస్టర్‌ను సోమవారం రాంపల్లిలో జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ప్రణయ్ మాదిగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఈనెల 7న జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పరమేష్ మాదిగ, ఉపాధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌రావు, నాయకులు రవి, మహేందర్, భిక్షపతి,ఈశ్వర్, వెంకటేష్, బాబు, జగన్,రాములు, యాదగిరి,మల్లేష్ పాల్గొన్నారు.

నిరుపేద క్షత్రియులకు చేయూత

కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి3: క్షత్రియ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరుపేద క్షత్రియ కుటుంబాల్లో విద్యార్థులకు, వృద్ధులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వారిలో భరోసాను నింపుతున్నారు. దీనిలో భాగంగానే సోమవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నార్త్ ఎన్‌సీఎల్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జయభేరి కాలనీకి చెందిన నమృతదేవికి పదో తరగతిలో 10/10 జీపీఏ వచ్చిన సందర్భంగా రూ. 10 వేలు, ఇంజినీరింగ్‌లో ప్రతిభ కనబర్చిన పెనుమత్స సూర్య అఖిల్‌వర్మకు, రూ.20 వేలు కొంపల్లి ఉమామహేశ్వర్‌కాలనీకి చెందిన ఒంటరి మహిళ నాగదేవి ఆర్థిక ఇబ్బందులతో ఉండటంతో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే కాలనీకి చెందిన దివ్యాంగురాలు కూనవరాజు వెంకటలక్ష్మికి ప్రతి నెల వెయ్యి రూపాయాల పింఛన్‌ను అందించేందుకు ముందుకు వచ్చారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు చిరంజీవిరాజు, ప్రధాన కార్యదర్శి నాని, కోశాధికారి భానుకుమార్ ఉన్నారు.

ప్రజావాణికి సమస్యల వెల్లువ

ప్రజావాణిలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 3: ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ముందుండాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై 61 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

● **మల్కాజిగిరి:** ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తామని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు అన్నారు. సోమవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్‌లలో ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను డీసీలు రాజు, శ్రీనివాస్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా డీసీ రాజు మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్, డ్రైనేజీ, సీసీ రోడ్లు వంటి ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరిస్తామని అన్నారు.

● **మేడ్చల్ కలెక్టరేట్:** తాగునీటి ట్యాంక్‌ను తక్షణమే ప్రారంభించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని జలమండలి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో బీఆర్ఎస్ నేత కొమిరెల్లి సుధాకర్ రెడ్డి సోమవారం వినతిపత్రం అందజేశారు. మిషన్ భగీరథ ప్రాజెక్ట్‌లో భాగంగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సహకారంతో నాగారం మున్సిపాలిటీ 8వ వార్డు ఎస్వీ నగర్ మంచి నీటి ట్యాంక్‌ను నిర్మించారని, నిర్మాణం పూర్తి చేసిన ట్యాంక్‌ను వెంటనే ప్రారంభించి ప్రజలకు మంచినీటిని అందించాలని అధికారులకు కోరారు. వారం రోజుల్లో ట్యాంక్‌ను ప్రారంభించి

తక్షణమే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశం

మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న డీసీ రాజు

నీటి అందిస్తామని జలమండలి అధికారులు శ్రీనివాస్ రెడ్డి తెలిపినట్లు సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

● **ఘట్‌కేసర్:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఘనపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో అనుమతులు లేకుండా చేపట్టిన అక్రమ నిర్మాణాలు వెంటనే కూల్చివేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఘనపూర్ గ్రామానికి చెందిన మహేశ్వర్ గౌడ్, ఘనపూర్‌కు చెందిన కృష్ణారెడ్డి ఉన్నారు.

● **పోచారం:** పోచారం మున్సిపాలిటీ పరిధిలో సర్వే నంబర్ 44 ఇన్ఫోసెస్ ప్రాంతంలో నిర్మించిన భహుళ అంతస్తు భవనాల యజమానులు నిర్మించిన అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని పోచారం మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

చర్లపల్లి డివిజన్‌కుచెందిన నాయకులు, కార్యకర్తల సమావేశం అనంతరం వారికి తన కూతురు వివాహ ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, ఫిబ్రవరి3 : ఉప్పల్ నియోజక వర్గ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సోమవారం ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లలో నెలకొన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయడంలో నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. అనంతరం ఈనెల15న నిర్వహించే వివాహ వేడుకలకు హాజరుకావాలని ఆయన నాయకులు, కార్యకర్తలకు కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్ గౌడ్,నర్సింహా, రాజుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జయకృష్ణ, సంపత్, వెంకటేశ్‌గౌడ్, మధు, కనకయ్య, నర్సింగ్‌రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండప నిర్మాణానికి భూమి పూజ

భూమి పూజ నిర్వహించిన మార్కెట్ కమిటీ వైర్మన్ నర్సింహులు యాదవ్

శామీర్‌పేట, ఫిబ్రవరి 3: మూడుచింతపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ విష్ణు శివాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కల్యాణ మండప నిర్మాణానికి సోమవారం మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విష్ణు శివాలయంలో దాతల సహకారంలో కల్యాణ మండపం నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైఎస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు వెంకటేశ్, నర్సింహా, సీనియర్ నాయకులు విష్ణు గౌడ్, ప్రసాద్, రాజిరెడ్డి, బస్వారెడ్డి, జగన్నాథం, నర్సింలు, వేణుగోపాల్, వైద్యనాథ్, లక్ష్మణ్, వెంకటేశ్, నర్సింలు, గోపిరెడ్డి, నాగేశ్, పాండు, నవీన్ చారి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలు, ప్రార్థన మందిరాల వద్ద పోలీస్ నిఘా ఏర్పాటు

చర్లపల్లి, ఫిబ్రవరి3: కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆలయాలు, ప్రార్థన మందిరాల వద్ద ప్రత్యేక పోలీస్ నిఘాను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. కుషాయిగూడ ముత్యాలమ్మ ఆలయంలో సీసీఎస్ ప్రతినిధులు, ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని ఆయన కోరారు. పెట్రోలింగ్‌ను ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, సీసీఎస్ ప్రతినిధులు పద్మారెడ్డి, రవిగుప్తా, శ్రీకాంత్‌రెడ్డి, ఆంజనేయులు, రామిరెడ్డి, జనార్దన్, ఈశ్వరయ్య, లక్ష్మణ్, రాకేశ్,పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాల ఉద్యమాన్ని కొనసాగిస్తాం

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 3: పేద విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందించాలనే ఉద్దేశ్యంతో బన్సిలాల్ వ్యాస్‌జీ స్థాపించిన గురుకుల్ పాఠశాలకు పూర్వవైభవం వచ్చేలా అభివృద్ధి చేసేవరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమాన్ని కొనసాగిస్తామని గురుకుల్ పాఠశాల పూర్వ విద్యార్థి సభాపతి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని పోస్టాపీసు వద్ద సీఎంరేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఉత్తరాలను స్పీడ్ పోస్టు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ వెంకటేశ్, కందిప్రేమ్ కుమార్, పాండురంగం, లంబ లక్ష్మణ్, ఎం డి రహమాన్, సత్యనారాయం తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ పోస్టు ఆఫీసు వద్ద ఉత్తరాలను పోస్టు చేస్తున్న పూర్వ విద్యార్థి సభాపతి

ఆకట్టుకున్న ప్రమీల కాపురం నాటిక ప్రదర్శన

మల్లాపూర్, ఫిబ్రవరి 3 : భాషా సాంస్కృతిక శాఖ రాధా ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 28వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్ వద్ద ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో బళ్లారి రాఘవ అవార్డు గ్రహీత మాడుగుల కృష్ణమోహన్ రచన, నటన, దర్శకత్వం వహించిన ,ప్రమీల కాపురం సందేశాత్మక నాటిక ప్రదర్శనను నిర్వహించారు. ఈ నాటిక ప్రదర్శనలో నటీ నటులు ఎంతగానో తమ నటనను ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రమంలో నటీ నటులు మాడుగుల కృష్ణమోహన్, రామాయణం సత్యనారాయణ, ఐరేని రమేష్‌గౌడ్, ప్రమీల పాత్రలో దేవసేన (తొలి పరిచయం) ఎంవి.ఎస్ ఫణీందర్, సాయిపవన్, రాఘవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నాటిక ప్రదర్శనలో ఓ సన్నివేశం

ఎంపీటీసీ స్థానాల పునర్విభజన ఖరారు

తుది జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీవో వసంత లక్ష్మి, ఎంపీవో సునీత

మేడ్చల్, ఫిబ్రవరి 3: మేడ్చల్ మండలంలోని రెండు గ్రామాలు మేడ్చల్ మున్సిపాలిటీలో, మరో రెండు గ్రామాలు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో విలీనం అయిన నేపథ్యంలో ప్రాదేశిక నియోజకవర్గాలను పునర్విభజన చేస్తూ ఎంపీడీవో కార్యాలయ నోటీసు బోర్డుపై జాబితా ప్రకటించారు. ఎవరైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరారు. అయితే ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో సోమవారం తుది జాబితాను ప్రకటించారు. ఇందుకు సంబంధించిన కార్యాలయ నోటీసు బోర్డుపై ఉంచారు.

అన్నదాన సత్రానికి భూమిని కేటాయించాలి



ఆలయ చైర్మన్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న మూన్నురుకాపు సంఘం నేతలు

కీసర, ఫిబ్రవరి 3: శ్రీ రామలింగేశ్వర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కీసరగుట్ట దేవస్థానంలో నిత్యాన్నదాన సత్ర భవనం కోసం భూమిని కేటాయించాలంటూ ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మకు మూన్నురు కాపు సంఘం నేతలు సోమవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, కోశాధికారి రమేశ్, రవీందర్‌పటేల్, లక్ష్మణ్ పటేల్, నరేశ్ పటేల్ పాల్గొన్నారు.

డిజిటలైజేషన్‌పై అంతర్జాతీయ సదస్సు ప్రారంభం



కార్యక్రమ ప్రారంభానికి హాజరైన ప్రముఖులు

పోచారం,ఫిబ్రవరి3: మారుతున్న విద్యావిధానం,ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా డిజిటలైజేషన్‌కు మరింత ప్రాధాన్యం పెరగనున్నదని నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ దివ్య నల్ల అన్నారు. ఆడ్‌ఎడ్ కార్యక్రమాన్ని ఆమె కళాశాలలో సోమవారం ప్రారంభించారు.కార్యక్రమంలో పలు విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా నాగరాజు

ఉప్పల్, ఫిబ్రవరి 3: ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేసిన లక్ష్మీమాధవిని బదిలీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఉప్పల్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు వాహనదారులు సహకరించాలన్నారు. ఈ మేరకు పలువురు సిబ్బంది అభినందించారు.

నాగరాజు

ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో సమావేశమైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,తదితరులు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 3: ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కూకట్‌పల్లిలోని జోనల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మచ్చ బొల్లారంలోని ఏడు జేఏసీ కాలనీల తీవ్రమైన డ్రైయిన్ ఔట్ లెట్ సమస్యతో పాటు తాగునీటి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. సొకర్యాలు కల్పించకుండానే బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలకు అధికారులు ఎలా అనుమతులు ఇస్తున్నారని ప్రశ్నించారు. అక్కడ సరిమైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో అపార్టుమెంట్ల నుంచి వస్తున్న మురుగు కాలనీల్లోకి చేరడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. అధికారులు యథేచ్ఛగా లంచాలు తీసుకుని అనుమతులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓల్డ్ అల్వాల్‌లోని ఇందిరాగాంధీ సర్కిల్ వద్ద జంక్షన్‌ను అభివృద్ధిచేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీ నాయకుల మెప్పు కోసం పాకులాడుతూ ఇష్టారాజ్యంగా అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. అల్వాల్ డిప్యూటీ కమిషనర్ పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా మారిపోయి ప్రొటోకాల్ ఉల్లంఘనకు పాల్పడుతూ విచ్చలవిడిగా లంచాలు తీసుకుంటూ ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేశాడని అన్నారు. మరో పక్క ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిలో మార్పు రాకపోతే ప్రజలతో కలిసి అల్వాల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సమితాకిశోర్, నాయకులు రమేష్, పరమేష్, లక్ష్మణ్ యాదవ్, అనిల్‌కిశోర్, వెంకటేష్, జావేద్‌యాదవ్, సందీప్ రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, సతీష్, సురేష్, హనుమాన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

అధికారులకు సూచనలు చేస్తున్న కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్, ఫిబ్రవరి 3 : డివిజన్ అభ్యున్నతికి తనవంతు తోడ్పాటు అందిస్తున్నామని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. ఉప్పల్‌లోని మైనార్టీ కబ్రస్తాన్ కమిటీ సభ్యులతో సోమవారం కబ్రస్తాన్‌లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో డీఈ వినెల్‌గౌడ్, ఏఈ వినీత్‌రావు, రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీన్ ముదిరాజ్, ఎదుల కొండల్‌రెడ్డి, అబ్బుబాయి, ఇర్షాద్‌ఖాన్, మక్బూల్, మాసిన్, జావిద్, అయాజ్‌ఖాన్, ఇబ్రహీం, నజం, అజీమ్, అల్తాప్, షేక్ నూర్, అమీర్‌బిన్ అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు ఉప్పల్ ఎమ్మెల్యేకు ఆహ్వానం

కీసర, ఫిబ్రవరి 3: ఈనెల 24వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు జరిగే కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలంటూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని సోమవారం కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ కలిసి ఆహ్వానించారు. ఆలయ చైర్మన్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు రామారావు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని ఆహ్వానించిన ఆలయ చైర్మన్ నారాయణశర్మ

నూతన కార్యవర్గం

శ్రీవెంకటేశ్వరనగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఎన్నికైన నూతన కార్యవర్గం

కాప్రా, ఫిబ్రవరి 3:మీర్‌పేట్ హెచ్‌బికాలనీ డివిజన్ శ్రీ వేంకటేశ్వరనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్(1256 /82)కు 2025-2026 సంవత్సరాలకు (రెండేళ్లకు) గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మామిడాల శ్రీపతి, ప్రధాన కార్యదర్శిగా పి.వీరభద్ర రావు, కోశాధికారిగా కే.బాల్‌రెడ్డిలను ఎన్నికయ్యారు. ప్రధాన సలహాదారులుగా డి.వసంతరావు, అబ్దుల్ బాసిత్, ఉపాధ్యక్షులుగా ఎస్.నర్సయ్య, టి.భరత్‌సింగ్, జి.హనుమాన్‌దాస్, సంయుక్త కార్యదర్శులుగా జి.రఘురాములు, బి.కిష్టయ్య, ఎస్.మల్లేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎన్.విజయ్‌కుమార్, సీహెచ్. కృష్ణ, ఎం.బాబురావు, కే.వెంకన్న, వీఆర్ఓగా విశ్వనాథరెడ్డి, సలహాదారులుగా జే.దేవేందర్, కే.సూర్యప్రకాష్, కార్యనిర్వాహక సభ్యులుగా బి.కొమురయ్య, ఎండీ. రహీముద్దీన్, టి.సత్యనారాయణ, పి.నవీన్, కే.రమణ గుప్తా, కే.నారాయణ రావు, జి.సురేష్ ఎన్నికయ్యారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు అధ్యక్ష్య ప్రధాన కార్యదర్శులుగా మామిడాల శ్రీపతి, పి.వీరభద్రరావు వరుసగా మూడవ సారి ఎన్నికై వారి ఆధ్వర్యంలో కార్యవర్గం ఎన్నిక కావడం విశేషం.

ఉద్యమ నాయకురాలు డోలి కృష్ణవేణి చిరస్మరణీయురాలు

కృష్ణవేణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 3: ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నాయకురాలు డోలి కృష్ణవేణి చిరస్మరణీయురాలని ఉద్యమనాయకులు అన్నారు. సోమవారం అల్వాల్‌లో బొల్లారంలోని ఉద్యమకారుల కార్యాలయంలో ఇటీవల మరణించిన డోలి కృష్ణవేణి సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, కృష్ణ, సంతోష్, శోభన్‌బాబు, చంద్రశేఖర్, ముత్యాలు, గోపాల్, డోలి సుధీర్, డోలి సుకుమార్, బాలరర్సింహా, జామ, విలియం తదితరులు పాల్గొన్నారు.

బోధనా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

మేడ్చల్, ఫిబ్రవరి 3 : ఎఫ్‌డీపీల ద్వారా అధ్యాపకులు బోధనా నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలని జేఎన్‌టీయూహెచ్ సీఎస్ఈ అధ్యాపకుడు డాక్టర్ ఎస్.విశ్వనాథ రాజు సూచించారు.గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ, అటల్ సమర్పణలో 'డీప్ లర్నింగ్‌ఫర్ సోషల్ ఇంపాక్ట్ అటామిక్ అబ్జెక్ట్ డిటెక్షన్ ఇన్ రియల్ వరల్డ్ అప్లికేషన్స్' అనే అంశంపై సోమవారం నుంచి ఆరు రోజుల ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని కళాశాల వేదికగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవకాశం వచ్చిన ప్రతిసారి ఎఫ్‌డీపీల్లో పాల్గొనాలన్నారు. బోధించే విషయంలో లోతైన అధ్యయనం జరిగినప్పుడే విద్యార్థులకు మెరుగ్గా బోధించే అవకాశం ఉంటుందని చెప్పారు. కళాశాలలు ఎఫ్‌డీపీలను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. శిక్షణకు 300 మంది అధ్యాపకులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జక్కుల నర్సింహారెడ్డి, కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, డైరెక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ లోకనాథం, వైస్ ప్రిన్సిపాల్ పురుషోత్తం ప్రసాద్, సీఎస్ఈ డీన్ మురళీ, సమన్వయ కర్త డాక్టర్ దిలీప్ రెడ్డి, ఐసీటీ డీన్ శ్రీనివాస్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, ప్రిన్సిపాల్ లోనాథం

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 3: తాగిన మైకంలో కుటుంబసభ్యులతో గొడవ పడిన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై ప్రభాకర్ రెడ్డి కథనం ప్రకారం..ఘట్‌కేసర్ పట్టణం ద్వారకనగర్‌లో డేరింగ్ల శేఖర్(40), మల్లేశ్వరి దంపతులు నివాసం ఉంటున్నారు. కొంత కాలంగా తాగుడుకి బానిసైన శేఖర్ నిత్యం భార్యతో గొడవ పడుతుండటంతో ఆమె పుట్టింటికి వెళ్లింది. దీంతో ఒంటరిగా ఉంటున్న శేఖర్ ఈనెల 1న తండ్రి, అన్నదమ్ములతో గొడవ పడ్డాడు. వారు తీవ్రంగా మందలించడంతో ఇంట్లో నుంచి అదే రోజు రాత్రి వెళ్లిపోయాడు. ఉదయం వరకు రాకపోవటంతో స్థానికంగా వెతికారు. ఈనెల 2న రాత్రి ఘట్‌కేసర్ చిన్న చెరువు సమీపంలోని చెట్టుకు ఉరి వేసుకుని కనిపించాడు. పోలీసులకు సమాచారం ఇవ్వటంతో మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. భార్య మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మేడ్చల్, ఫిబ్రవరి 3: మేడ్చల్ పోలీస్‌స్ట